రాలేకపోతున్నాను అని చెప్పాడు. అప్పుడు రామకృష్ణుడు వాడిని దగ్గరగా రమ్మని చెయ్యిపెట్టి నొక్కాడు. ఆరోజు నుండి వాడికి కామవాసన పోయింది, అది గురువు అనుగ్రహం. అలా అందరికి చేస్తాడని చెప్పలేము.

విషయాలను చింతిస్తూ ఉంటే విషయాలతో అనుబంధం పెరిగిపోతుంది. ఆత్మను చింతిస్తూ ఉంటే నీకు ఆత్మజ్ఞానం కలుగుతుంది. మీరు నిరంతరం ఏదయితే ఆలోచిస్తున్నారో అదే అవుతారు అని సోక్రటీసు చెప్పాడు. అందుచేత మీరు ఇంటి దగ్గర కూర్చొని మీకు ఎటువంటి ఆలోచనలు వస్తున్నాయో జాగ్రత్తగా చూసుకోండి. మీకు విషయాలకు సంబంధించిన ఆలోచనలు వస్తున్నాయా, దైవానికి సంబంధించిన ఆలోచనలు వస్తున్నాయా అనేది జాగ్రత్తగా చూసుకోండి. మీరు ఏదయితే ఆలోచిస్తూ ఉంటారో అదే మీరు అవుతారు. విషయాలను చింతించగా చింతించగా వాటి పట్ల ఆసక్తి కలుగుతుంది, అప్పుడు వాటిని పొందటానికి నువ్వు ప్రయత్నం చేస్తావు. నెరవేరితే అహంకారం వస్తుంది. నెరవేరకపోతే కోపం వచ్చేస్తుంది. ఎటు అయినా చెడ్డే అది. కొన్ని పనులు ఎంత ప్రయత్నం చేసినా అవ్వవు, కొన్ని తేలికపాటి ప్రయత్నానికే అయిపోతాయి. కొన్ని పనులు అవ్వటానికి, కొన్ని పనులు అవ్వకపోవటానికి కారణం ఏమిటో అది భగవంతుడికి తప్పించి మనకు తెలియదు. దానికి పూర్వజన్మలకు సంబంధం ఉంటుంది. అవి మనకు తెలియని విషయాలు. భగవంతుడే ఉన్నాడు, మనం లేము అనుకొంటే మనకు సుఖంగా నిద్రపడుతుంది. మనమే లేనప్పుడు ఇంక మనకు బెంగ ఎందుకు. మేము చాలా కష్టపడి సంపాదిస్తున్నాము. ఇంత కష్టపడి సంపాదిస్తున్నారు అని ఎవరు గుర్తించటంలేదు అని కొంతమంది అంటారు. ఆమాటలు ఎందుకు వస్తాయి అంటే వారికి ఇంట్లో ధనం ఉన్నా కాని లోపల వారు పేదవారే. నువ్వు పైకి ధనవంతుడిగా ఉన్నా కాని లోపల బీదవాడివి కాబట్టి ఇటువంటి గుర్తింపులు కోరుకొంటున్నావు. వాళ్లు గుర్తిస్తే ఎవడికి కావాలి, గుర్తించకపోతే ఎవడికి కావాలి. లోపల ఉన్న ఆత్మానందం నీకు అందినప్పుడు అసలు ఇంక ఇతరులు లేరుకదా. యితరులే లేనప్పుడు ఇంక గుర్తింపు ఏమిటి?

నువ్వు మనస్సును శాంతిగా ఉంచుకో, ఏకాగ్రంగా ఉంచుకో, నిర్మలంగా ఉంచుకో, నీ బుద్ధిని శుద్ధి చేసుకో. నీ బుద్ధి శుద్ధిగా ఉంటే, నీ బుద్ధికి శాంతి దొరికితే సముద్రంలో ఎన్ని నీళ్లు ఉన్నాయో, అంత దుఃఖం నీకు వచ్చినా నీ బుద్ధి ప్రశాంతంగా దానిని తీసుకొంటుంది. యిది ఒకటి జ్ఞాపకం పెట్టుకోండి. మనస్సు మనకు నౌకరుగా ఉంటే అది మనకు ఉపకారం చేస్తుంది, నౌకరుగా కాకుండా మనం దానికి పెత్తనం ఇచ్చామా అది మనలను పాతాళానికి తొక్కేస్తుంది. ఉన్నదేదో ఉంది, లేనిదేదో లేదు. ఉన్నది పోదు, లేనిది రాదు, యిది సత్యం. లేనిదానిని ఉంది అనుకొన్నంతకాలం ఉన్నది మీకు వ్యక్తం కాదు. ఉన్నది ఉన్నట్లుగా మీకు అనుభవం లోనికి వచ్చినప్పుడు అదే మీకు కడసారి జన్మ, ఇంక మీరు శవాలను మోయనక్కర లేదు.





ఓం నమో భగవతే శ్రీ రమణాయ



# రమణ భాస్కర



వ్యవస్థాపక సంపాదకులు : బి.వి.ఎల్.ఎన్.రాజు

సంపుటి : 17 సంచిక : 09 మే 2012

రమణ భాస్కర
ఆధ్యాత్మిక మాస పత్రిక
పేజీలు : 16
గౌరవ సంపాదకులు
శ్రీమతి P.H.V. సత్యవతి (హైమ)
చందా
సంవత్సర చందా:రూ|| 150/-
విడి ప్రతి : రూ|| 15/-
చిరునామా
రమణ భాస్కర
శ్రీ రమణ క్షేత్రం,
జిన్నూరు - 534 265
ప||గో|| జిల్లా, ఆం||ప్ర||
పబ్లిషర్
సద్గురు శ్రీ నాన్నగారు
శ్రీ రమణ క్షేత్రం
జిన్నూరు - 534 265
☎ 08814 - 224747
9247104551

ఈ సంచికలో.....

తాడినాడ ........ 26-02-2012

చించినాడ ...... 08-03-2012

ప్రింటర్
శ్రీ భవాని ఆఫ్‌సెట్ ప్రింటర్స్
(దుదే శ్రీను) ఎస్.వి.ఆర్.కాంప్లెక్స్,
పాలకొల్లు. 9848716747

## (సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు, 26-02-2012, తాడినాడ)

ప్రియమైన ఆత్మబంధువుల్లారా!

కొంతమందికి పుట్టుకతోనే తెలివితేటలు వస్తాయి. కొంతమంది కష్టపడి తెలివితేటలు సంపాదిస్తారు. మనకి పుట్టుకతోటే తెలివితేటలు లేవని బాధపడకూడదు. సత్వగుణం పెంచుకుని, పని దగ్గర బద్ధకం లేకుండా మనపని మనం శ్రద్ధగా చేసుకున్నా మనకి నెమ్మదిగా తెలివితేటలు పెరుగుతాయి. తమోగుణం ఉన్న వాళ్లకి తెలివితేటలు పెరగవు. కొంతమంది ప్రతీచిన్న విషయానికి నెగిటివ్‌గా ఆలోచిస్తారు. మనం పోజిటివ్‌గా ఆలోచించటం నేర్చుకుని, శ్రద్ధ, సహనం కలిగి ఉంటే మనకి తెలివితేటలు అభివృద్ధి అవుతాయి. పనియందు శ్రద్ధ ఉంటే ఏకాగ్రత కూడా పెరుగుతుంది. జపము చేసుకోవటం, ధ్యానం చేసుకోవటం ఈ రెండేకాదు పనిగురించి కూడా భగవద్గీతలో చెప్పాడు. నీదేహ యాత్రకి సరిపడ పని చేసుకుంటూ నిష్కామంగా కొంత సమాజానికి కూడా ఉపయోగపడమని గీతలో చెప్పాడు. ఎందుచేతనంటే ప్రపంచ రూపంలో ఉన్నది కూడా భగవంతుడే. ఈ ప్రపంచం మనం పుట్టక ముందు ఉంది. మనం చనిపోయాక కూడా ఉంటుంది. మనం ఏదోపని చేయుటం వలన ఈ ప్రపంచం అంతా ఉద్ధరించబడుతుంది అనికాదు. నిష్కామంగా మనం పనిచేయటం వలన మనం బాగుపడతాము. నామం చేసుకున్నా మనస్సు చెదిరిపోతోంది అని చాలామంది అంటారు. నామం చేసేటప్పుడు మన మనస్సు చలించటానికి కారణం మనకి శ్రద్ధ లేకపోవటం మనకి భక్తి ఉంది అనుకుంటున్నాము కానీ ఏదో కొద్ది పాటి భక్తి ఉన్నా శ్రద్ధ బాగా తక్కువగా ఉంది. ఇవ్వాలని ఎవరైనా డబ్బు పట్టుకొచ్చి ఇస్తే మీరు ఆ డబ్బును శ్రద్ధగా లెక్కపెట్టుకుంటారు. అప్పుడు మీ మనస్సు చెలించదు. మీరు ఇతరులకు ఇచ్చేటప్పుడు కూడా జాగ్రత్తగా రెండుసార్లు లెక్కపెట్టుకుని

ఇస్తారు. మీ మనస్సు అప్పుడు కూడా చలించదు. భగవంతుడు నామం చేసేటప్పుడు చలిస్తోంది అంటే దానికి కారణం మీకు డబ్బు మీద ఉన్న శ్రద్ధ దేవుడి మీద లేదు. ఈశ్వరుడు అనేవాడు ఒకడు ఉన్నాడు అని పూర్ణవిశ్వాసం మీకు ఉంటే మీకు నూటికి యాభై మార్కులు వచ్చేస్తాయి. ఆధ్యాత్మికంగా అభివృద్ధిలోకి వస్తారు. ధూర్జటి కాళహస్తీశ్వర శతకం వ్రాశాడు. ఆ ఊరిపేరు శ్రీకాళహస్తి. శ్రీ అంటే సాలీడు, కాళం అంటే పాము, హస్తి అంటే ఏనుగు. ఈ మూడూ కూడా కాళహస్తీశ్వరుడిని సేవించి తరించాయి. సాలీడుకి చదువులేదు, పాముకి చదువులేదు, ఏనుగుకి చదువులేదు. పోనీ ఎక్కడయినా భాగవతం శ్రవణం చేసాయా అంటే శ్రవణం చెయ్యలేదు. కేవలము ఈశ్వరుడిపట్ల విశ్వాసము తోటి ముగ్గురూ మోక్షాన్ని పొందారు అని ధూర్జటి వ్రాశాడు.

భారతం శ్రవణం చేయటం వలన లౌకిక జ్ఞానం వస్తుంది, ఆత్మజ్ఞానం కూడా వస్తుంది. భారతం మీరు చదువుకోవటం కంటె పెద్దలు చెబుతూ ఉంటే వినటం ఇంకా మంచిది. ప్రపంచంలో లేనిది భారతంలో ఉందికాని ఈ భారతంలో లేనిది ప్రపంచంలో ఎక్కడా లేదు. కోరికల్ని తీర్చుకోవటం ద్వారా ఏ మనిషీ కోరికల్ని జయించలేడు. పొయ్యిలో కట్టెలు వేస్తూఉంటే మంట ఇంకా పెరిగిపోతుంది. కట్టెలు తీసేస్తే నెమ్మదిగా పొయ్యి ఆరిపోతుంది. అలాగే కోరికలు తీర్చుకోవటం ద్వారా మీకోరికలు చల్లారవు, ఇంకా కోరికలు పెరుగుతాయి. ఒకోకోరిక ఒకోకోరికను బయటకు లాగి మంట పెట్టటం వలన ఆ కోరికలు నశించిపోతాయి. కోరికల్ని తీర్చుకుంటూ కోరికల్ని జయించలేము, ఆత్మశాంతిని పొందలేము. మాకు కాశీ వెళ్ళాలనిపిస్తోంది అదీ కోరికే కదా, మోక్షం కావాలనుకోవటం కూడా కోరికే కదా అని కొంతమంది భక్తులు అడుగుతారు కోరదగిన కోరికలు, కోరకూడని కోరికలు అని రెండు రకాలు ఉన్నాయి. కోరదగిన కోరికలు అంటే మనల్ని బాగు చేసేవి. ఆ కోరికల వలన నువ్వు అభివృద్ధిలోకి వస్తావుకాని పాడయిపోవు. కోరకూడని కోరికలు మనకి ప్రమాదాన్ని తెచ్చిపెడతాయి. నువ్వు కాశీ వెళ్ళాలనుకోవటం కోరికే కాని ఆ కోరిక నిన్ను బంధించదు. అది నిన్ను పవిత్రం చేసే కోరిక. కాశీలో అనేకమంది మహాత్ములు, మహర్షులు సంచరించారు కాబట్టి అవి నువ్వు దర్శించటం వలన నువ్వు పవిత్రుడవు అవుతావు. అందుచేత అటువంటి కోరికలు కోరుకోవడంలో పొరపాటు లేదు. మోక్ష సన్యాసయోగం అంటే మోక్షం కూడా కోరికే అని, ఆకోరిక కూడా వదిలేయమని పరమాత్మ చెప్పాడు అంటే మోక్షాన్ని కోరకూడదు అనికాదు. నీకు అర్హత, యోగ్యత లేకపోతే మోక్షం కోరుకున్నారాదు. నీకు అర్హత, యోగ్యత ఉన్నప్పుడు, నువ్వు పరమపవిత్రుడవు అయినప్పుడు నీ కోరికతోటి సంబంధం లేకుండా మోక్షం దానంతట అదే వస్తుంది.

రామకృష్ణుడు శరీరం విడిచిపెట్టాకా భక్తులు రామకృష్ణుడు అస్థికలు, బూడిద అవి



- 1A -



ఆత్మానందం నీహృదయంలోనే ఉంది. అది నీచేతికి అందటంలేదు. అది నీకు అందినప్పుడు నీ యింద్రియాలు, శరీరం, మనస్సు అన్నీ నిర్మలంగా ఉంటాయి, నీబుద్ధి స్థిరంగా ఉంటుంది. ఆత్మానందం నీచేతికి అందకుండా నేను అనే తలంపే నీకు అడ్డు వస్తోంది. గొడ్డలిపెట్టి చెట్టును ఎలా నరుకుతామో అలాగే వైరాగ్యం అనే గొడ్డలితో నేను అనే తలంపును నరికివేయండి, మిగతా అడవిగొడవలు మీకువద్దు అంటున్నారు భగవాన్, అదే రమణబోధ. ఎవడు నిజమైన భక్తుడు అంటే పరమాత్మ ఏమని చెప్పాడు అంటే గుడికి వెళ్ళి గంటలు కొట్టటంకాదు, నిలువుగానో అడ్డంగానో బొట్లు పెట్టుకోవటంకాదు ఎవడయితే యితరులను భయపెట్టడో, యితరులను చూసి ఎవడైతే భయపడడో వాడే నిజమైన భక్తుడు, హి ఈజ్ వెరీ క్లోజ్ టు మై హార్ట్ అంటే వాడు నా హృదయానికి అత్యంత సన్నిహితుడు అని పరమాత్మ చెప్పాడు. భయం వలన మానసిక అనారోగ్యం, శారీరక అనారోగ్యం వస్తాయి. భయంవేయటం వలన మీచేతిలో ఉన్న పనిని మీరు ఎంజాయ్ చేయలేరు. కోపము, భయము ఇవి రెండూ మనచేత పాపాలు చేయిస్తాయి. వీటి అన్నింటికి బీజం నేను అనే తలంపు. దానిని కాల్చి బూడిద చేసేవరకు నీకు పునర్జన్మలు తప్పవు. నీవు కష్టపడి సంపాదించింది వెనకాల ఉన్న వారసులు గాని ఎవరో ఒకరు తినేస్తారు, ఈ శరీరానికి ఏమీ లోటులేకుండా బి విటమిన్లు, సి విటమిన్లు అన్నీ వేసి ఎంత జాగ్రత్తగా పెంచినా దానిని నిప్పు తినేస్తుంది. ఇంక నీకూడా వచ్చేది ఏమిటి అంటే నువ్వు చేసిన మంచి, చెడ్డా నీకూడా వచ్చేస్తాయి అని శాస్త్రంలో చెప్పాడు.

నేను, నాది ఇవి రెండూ తలంపులే. ఏ మహాత్ముడు అయినా ఈ రెండింటిని తగ్గించుకోమని చెపుతాడు. ఇది ఇలా జరగాలి అని మీరు ఏమీ ఊహించుకోవద్దు. ఈశ్వర సంకల్పం ప్రకారం ఈ సృష్టి అంతా నడుస్తోంది. అనుకొనేది మన తలంపు, జరిగేది ఈశ్వర తలంపు. ఆయన సత్యసంకల్పుడు. ఆల్బర్ట్ ఏమని చెప్పాడు అంటే ఈ పంచభూతాలను, సూర్యుడిని, చంద్రుడిని, గ్రహాలను ఈ ప్రపంచాన్ని అంతా నడపటానికి ఒక చట్టం ఉంది. ఆచట్టం ప్రకారమే ఈ సృష్టి అంతా నడుస్తోంది. ఆచట్టమే మనలను నడిపిస్తోంది అనే గుర్తింపు మనకు లేదు అని చెప్పాడు. నువ్వు కామక్రోధముల మధ్యన తిరుగుతున్నావు. ఇంక నీకు జ్ఞానం ఏమిటి? ఇంక నీకు సత్యాన్వేషణ ఏమిటి? అంటాడు రామకృష్ణుడు. రామకృష్ణుడు ఒక సందర్భంలో ఏమని చెప్పాడు అంటే భార్యకు భర్త సుడిగుండం, భర్తకు భార్య సుడిగుండం. ఆ సుడిగుండాల్లో నుండి వారు బయటకు వచ్చేది లేదు, బాగుపడేదిలేదు. ఆ సుడిగుండాల నుండి బయటకు రావటానికి వారు ఎంత ప్రయత్నంచేసినా ఎవడో మహాత్ముడి సహాయం ఉంటే గాని వారు అందులోనుండి బయటకు రాలేరు అని చెప్పాడు. అక్కడ కూర్చొన్న రాఖాల్ (బ్రహ్మానంద) అనే భక్తుడు ఏమన్నాడు అంటే మీరు చెప్పిన మాటలు వింటున్నాను. నాకు ఇప్పటికే పెళ్ళి అయిపోయింది. ఆ సుడిగుండంలో నుండి బయటకు

తలంపు వచ్చాక అది దేహంతో తాదాత్మ్యం పొంది ఈ అడవి అంతా తీసుకొని వస్తోంది, అక్కడ నుండి నీకు దుఃఖం ప్రారంభమవుతుంది. ఇక్కడ రమణమహర్షిగారు చెప్పేది ఏమిటి అంటే ఏది వచ్చాక నీకు ఈ గొడవ అంతా వస్తోందో, ఆ నేను అనే తలంపును పోగొట్టుకోవటం మానేసి ఏవో పురాణాల గొడవలు ఎందుకు? నేను అనే తలంపును పోగొట్టుకోవటం మీదే నువ్వు గురిపెట్టు. అంతేగాని నేను అనే తలంపును తొలగించుకోవటానికి ప్రయత్నం చేయటం మానేసి అనవసరమైన గొడవలలోనికి వెళ్ళి కాలాన్ని పాడు చేసుకోవద్దు. రావిచెట్టు, మర్రిచెట్టు అవి మహావృక్షాలు. ఈ మహావృక్షాలు ఎక్కడ నుండి వచ్చాయి, చిన్న బీజంలో నుండి వచ్చాయి. అలాగే ఈ సృష్టి అంతా కూడా నేను అనే తలంపు అనే చిన్న బీజంలో నుండి వచ్చింది, ఆ బీజాన్ని కాల్చి బూడిద చెయ్యండి. దాని కంటే మించిన పని లేదు, సాధన లేదు. గాఢనిద్రలో మీరు ఎలా ఉన్నారో, ఈ నేను అనే తలంపు కాలి బూడిద అయినప్పుడు కూడా మీరు అలాగే ఉంటారు అంటే మీరు శాంతిలో, సుఖంలో ఊగిసలాడతారు. ఆ సుఖాన్ని, శాంతిని మీరు నోటితో వర్ణించలేరు. మనస్సుకు, ఇంద్రియాలకు అది అందదు. మీ మనస్సు వెళ్ళి హృదయంలో లయమయ్యినప్పుడు అది మీకు అనుభవంలోనికి వస్తుంది.

మంచి పనులు చేసేవారందరు జ్ఞానంలో ఉన్నారు అనుకోవద్దు. నేను అనే తలంపును పెట్టుకొని నువ్వు మంచి పనులు చేసినా నాకు కీర్తి రావాలి అనే కాంక్ష లోపల ఉంటుంది. ఎందుచేతనంటే నేను అనే తలంపు ఉన్నంతసేపు కీర్తికాంక్ష నిన్ను విడిచిపెట్టదు. మంచి పనులు చేసేవారు అజ్ఞానంలోనే ఉన్నారు, చెడ్డ పనులు చేసేవారు అజ్ఞానంలోనే ఉన్నారు. ఈ ఇద్దరికీ కూడా నేను అనే తలంపు ఉంది కాబట్టి వారు అజ్ఞానంలోనే ఉంటారు. అయితే మంచి చేసేవారికి పుణ్యం రావచ్చు, చెడు చేసేవారికి పాపం రావచ్చు. నువ్వు ఎంత గొప్ప పనులు చేసినా నేను అనే తలంపు ఉన్నప్పుడు నువ్వు అజ్ఞానంలోనే ఉంటావు. అయితే నువ్వు మంచిపనులు చేస్తూ ఉండటం వలన ఈ నేను అనే తలంపును పోగొట్టుకోవాలనే బుద్ధి ఎప్పటికైనా నీకు కలుగవచ్చు. ఒకోసారి నీకు అనుకొన్న పనులు అన్నీ అయిపోతూ ఉంటాయి. ఒకోసారి కష్టాలు వస్తూ ఉంటాయి. దీనికి స్వామి శివానంద ఒక మంత్రం చెప్పారు. ఈవెన్ దిస్ విల్ పాస్ ఎవే, ఇది కూడా కాలప్రవాహంలో పోతుంది అనుకోమని చెప్పారు. మీకు అదృష్టం వచ్చినా అది కొంతకాలం ఉంటుంది, తరువాత పోతుంది. అలాగే మీకు దురదృష్టం వచ్చినా అది కూడా ఎప్పుడూ ఉండదు, కొంతకాలం తరువాత అదీ పోతుంది. కాలప్రవాహంలో అన్నీ కొట్టుకొనిపోతాయి. దేనిని చూసి మురిసిపోతున్నారు, ఏముందని ఈ లోకంలో మురిసిపోతున్నారు. మీకు వేలాదికోట్లు ఉన్నా టైము వచ్చినప్పుడు అది అంతా ఒక్క క్షణంలో పోతుంది. ఏ మూలకు వెళ్ళినా రాగద్వేషములు తప్పించి చూడటానికి ఏముంది ఈ లోకంలో అన్నాడు గౌతమబుద్ధుడు.







తెచ్చుకుని అక్కడ పెట్టుకున్నారు. మహేంద్రనాథ్ గుప్తా ఏమి చేశాడు అంటే తులసి తీర్థం నోట్లో పోసుకున్నట్టు ఆ అస్థికల పొడి కొంచెము తీసుకుని నోట్లో వేసుకుని మంచి నీళ్ళు త్రాగాడు. అక్కడ ఉన్నవాళ్ళు అదేం పని అన్నారు. మీకు ఆక్షేపణగా అనిపించవచ్చు. ఆ శరీరం ఎంత పవిత్రంగా బతికిందో నాకు తెలుసు. ఆ శరీరంలో ఉన్న పవిత్రత నాశరీరానికి రావాలని ఈ బూడిద నోట్లో వేసుకున్నాను. ఆయనతోటి నాకు ఐదు సంవత్సరాలుగా అనుబంధం ఉంది. ఈ ఐదు సంవత్సరాలలో ఎప్పుడూ ఆయనలో నేను పాపపు తలంపు చూడలేదు. ఆయన ఆత్మవిద్యను బోధించటమే కాకుండా, లౌకిక జీవితంలో మేము సుఖంగా బతకటానికి అనేక మార్గాలు చెప్పారు. పులిలో దేవుడు ఉన్నాడు, పాములో దేవుడు ఉన్నాడు. అలాగని మనంపాము దగ్గరకి, పులిదగ్గరికి వెళ్ళి కూర్చోము. అలాగే కొన్ని శరీరాలు మానవశరీరాలుగా కనిపిస్తాయి కాని వాళ్ళ స్వభావం పులిస్వభావంలాగ, పాము స్వభావంలాగా ఉంటుంది. వాళ్ళూ మనుష్యులు కిందే కనిపిస్తారు. వాళ్ళని నువ్వు ఏమీ అనవద్దు. వాళ్ళకి సాధ్యమైనంతవరకూ నువ్వు దూరంగా జీవించు. ఒక మంచివాడు, చెడ్డవాడూ నీకు కనిపిస్తే నువ్వు ముందు చెడ్డవాడికి నమస్కారం పెట్టు. ఎందుచేతనంటే నువ్వు మంచివాడికి నమస్కారం పెట్టకపోయినా వాడు నీకు ఏమీ అపకారము చేయడు. చెడ్డవాడు నీకు అపకారం చేస్తాడు కాబట్టి ముందు వాడికి నమస్కారం పెట్టు అంటే నీకు ఉపకారం చేస్తాడని కాదు నీకు అపకారం చేయకుండా ఉండటం కోసం అని చెప్పారు. మాకు సాధనకి ఉపయోగపడే మాటలు, లౌకికుల చేతిలో పడకుండా ఉండటంకోసం అనేక ఉపాయాలు చెప్పినటువంటి మహాత్ముడు ఆయన.

రామకృష్ణుడు పరమహంస అయినప్పటికి దక్షిణేశ్వరంలో ఉండగా రామనామం కాళీనామం చేసుకునేవాడు. ఆయన చివరరోజులలో కేన్సర్ వచ్చి శరీరం విడిచిపెడతారు అనగా ఒకసారి మహేంద్రనాథ్ గుప్తాను అడిగారు. పూర్వం నీకళ్ళకి నేను ఎలా కనిపించాను, ఇప్పుడు ఎలా కనిపిస్తున్నాను అని అడిగారు. పూర్వం మీమనస్సు ఏదోరూపం మీద ఉండేది, ఏదోనామం మీద ఉండేది. కాని ఇప్పుడు మీరు ఒక రూపాన్ని ఆరాధిస్తున్నట్టు, ఒకనామాన్ని స్మరిస్తున్నట్టు కనపడటంలేదు అరూపంలోకి వెళ్ళిపోయారు అన్నాడు. రూపంలేని స్థితిలోకి చేరుకున్నానని నువ్వు చెబుతున్నావు. ఇది ఎంత బాగా చెప్పావు అన్నాడు రామకృష్ణుడు. శివుడికి రూపం ఉందా అంటే కాళ్ళు లేవు, చేతులు లేవు, తలకాయలేదు. అలాగని అరూపంగా ఉన్నాడా అంటే అరూపంగాలేడు. శివుడు లింగరూపంలో ఉన్నాడు. రూపానికీ, అరూపానికీ మధ్యలో ఉన్నాడు శివుడు. అంటే రూపదృష్టికి నామదృష్టికి అలవాటుపడ్డ మనల్ని అరూపస్థితిలోకి తీసుకువెళ్ళటానికి శివుడు చేసే ప్రయత్నం. శివపూజవల్ల వచ్చే లాభం అదే. దేవుడికి రూపం ఉందా లేదా అని ఒకరు భగవాన్‌ని అడిగారు. దేవుడి విషయం తరువాత తెలుసుకుందాం. ముందు అసలు నీకు రూపం ఉందా. ప్రతీ మనిషికీ

మూడు అవస్థలు జాగ్రదావస్థ, స్వప్నావస్థ, గాఢనిద్ర ఉన్నాయి. జాగ్రదావస్థలో తలంపులు ఉంటాయి, స్వప్నావస్థలో తలంపులు ఉంటాయి, గాఢనిద్రలో తలంపులు ఉండవు అక్కడ మనస్సులేదు. కోరికలు, పునర్జన్మని తీసుకువచ్చే వాసనలన్నీ మనస్సులో ఉన్నాయి కాని శరీరంలో లేవు. అందుచేత మనస్సుని పవిత్రం చేసుకోవటానికి రామకృష్ణుడు ఎక్కువ ప్రాముఖ్యత ఇచ్చాడు. మేము చాలా బిజీగా ఉన్నామండీ, ఈమధ్యన పనులు ఎక్కువ అయిపోయినియ్యి అంటారు కొంతమంది. నీమనస్సుని పవిత్రం చేసుకోవటంకంటే, నీబుద్ధిని శుద్ధి చేసుకోవటం కంటే మించిన పని ఏమయినా ఉందా? నీకు మూడు అవస్థలలోను శరీరం ఉంటుంది. నువ్వు చనిపోయినప్పుడు ఈ శరీరమే నీకూడా రాదు. ఇంక నీకు ఉన్న ఆస్థి, చదువు, గౌరవం, నీకున్న పట్టాలు నీకూడా ఎలా వస్తాయి, అవి ఏమీ రావు. గాఢనిద్రలో కైలాసాలు, వైకుంఠాలూ, యాత్రలు, ఊరేగింపులు ఏమీ లేవు. కానీ నువ్వు ఉన్నావు. అది పరమస్థితి. అది అమృతత్వం. అది గాఢనిద్రలో నీకు తెలియకుండా నువ్వు పొందుతున్నావు. ఆ అనుభవం జాగ్రదావస్థలో నీకు రావాలి. అప్పుడు నీకు దేహం ఉన్నా ఈ దేహం నేను అనే బుద్ధి నీకు కలగదు. వ్యవహారికంగా ఒకపేరు నీకు ఉన్నా ఆపేరునాది అనే బుద్ధి నీకు కలగదు. అప్పుడు నీకు నీరూపంమీద, నీనామంమీద మమకారం ఉండదు.

ఏసుక్రీస్తు ఒకచోటనుండి మరొకచోటకి వెళుతూ ఉంటే అతనికి తెలుసున్నవాడు కనిపించాడు. నువ్వు నాకూడా రా అని ఏసు అన్నాడు. వాడు ఏమి అన్నాడు అంటే మా చుట్టం ఒకడు చనిపోయాడు వాడిని స్మశానానికి మోసుకువెళ్ళాలి రేపువస్తానులెండి అన్నాడు. వాడిని వల్లకాటిలోకి మోసుకువెళ్ళటానికి చాలామంది ఉన్నారు, నువ్వేవెళ్ళక్కరలేదు. నీకు అమృతత్వం కావాలంటే నాకూడా రా అన్నాడు ఏసు. కానీ ఆ చుట్టాల దగ్గర గౌరవం పోతుందేమో అని వాడు ఆశవం దగ్గరకి వెళ్ళిపోయాడు. వాళ్ళు ఏమి అనుకుంటారో అని ఏసుక్రీస్తుని కూడా ధిక్కరించి వెళ్ళిపోయాడు. అంటే వాడు సమాజానికి బానిస అయి పోయాడు. దేవుని కుమారుడు పిలుస్తున్నప్పుడు వీడు వెళ్ళిపోతే ఇంక శవాన్ని మోసేవాళ్ళు ఎవరూ ఉండరా? అది లోకవాసన. మనహృదయంలో ఉన్న సద్వస్తువు వైపుకు మనకు రోడ్డు కనిపించకుండా చేసేవి ఈమూడే! దేహవాసన, లోకవాసన, శాస్త్రవాసన. నీశరీరానికి ఇచ్చేవిలువ, నీజుట్టుకి ఇచ్చే విలువ నీబట్టలకి ఇచ్చేవిలువ, మీరు తినే తిండికి ఇచ్చేవిలువ, శరీరం చనిపోయాక ఏమనస్సు అయితే నీకూడా వస్తుందో దానికి ఆ మాత్రం విలువ కూడా ఇవ్వవా? నీశరీరంమీద మచ్చలు వస్తే డాక్టర్లు చుట్టూ తిరుగుతారు. జుట్టు తెల్లబడితే మరల నల్లబడటానికి రంగువేసుకొంటారు. ఆమాత్రం విలువ మీకూడా వచ్చే మనస్సుకి ఇవ్వరా అన్నాడు ఏసు.

రూపంలోంచి అరూపస్థితిలోనికి రావాలంటే మనం ఎంతో సాధన చెయ్యాలి. రూపంలోంచి అరూపస్థితిలోనికి నువ్వు రావాలంటే నీమనస్సు హృదయంలో లయమవ్వాలి.







లోకాలకు పంపుతుంది. అంటే నీకు పురోగతి లేదు. మనస్సు స్వాధీనంలో కనుక బుద్ధి ఉంటే ఇంక మీరు బాగుపడే అవకాశం లేదు. ఏ అవతారపురుషుడో, ఏ మహాత్ముడో ఎవడో వచ్చి మిమ్మల్ని రక్షించాలి కాని మామూలుగా మీ సాధనవలన, మీ తెలివితేటల వలన మీరు బాగుపడలేరు.

నీకు కోరిక వస్తోంది, కోరిక ఎవరికి వస్తోంది అంటే నేనుకు వస్తోంది. నేను అనేది ఒక తలంపు, అది నూటికి నూరుపాళ్ళు అబద్ధం. కాని నువ్వు దానితో తాదాత్మ్యం పొందుతున్నావు కాబట్టి అది నిజంలాగ నీకు కనిపిస్తోంది. భక్తిమార్గం ద్వారాకాని, విచారణా మార్గం ద్వారాకాని ఏదో మార్గం ద్వారా ఈ నేను అనే తలంపును లోపలకు ఉపసంహ రించాలి. ఈ నేను అనే తలంపును అంతర్ముఖం చేయటానికి సహాయ సహకారములు అందించేవాడే గురువు. నువ్వు కోరికలను నెరవేర్చుకొని ఆనందం పొందుదాము అనుకొంటున్నావు. ఇప్పుడు మనం అనుభవించే ఆనందాలు అన్నీ విషయానందాలు. విషయానందం మొదట తియ్యగా ఉంటుంది, పరిణామంలో చేదుగా మారిపోతుంది. ఈ విషయానందాలు అన్నీ చివరకు దుఃఖంగా మారిపోతాయి. నువ్వు కోరికలను నెరవేర్చుకొనే కొలది అవి పెరిగిపోతాయి, ఇంక వాటికి ముగింపు ఉండదు. అందుచేత కోరికలు వచ్చినప్పుడు వాటిని నిగ్రహించుకొని, నువ్వు ఆత్మను స్మరిస్తూ ఉంటే నీకు ఆత్మానందం కలుగుతుంది. అప్పుడు కోరికలను నువ్వు బలవంతంగా గెంటనక్కరలేదు. ఆత్మానందం ముందు ఆ కోరికలు వాటి అంతట అవే జారిపోతాయి. ఆత్మానందం అనుభవించేటప్పుడు అసలు కోరికలు పుట్టవు. మనస్సు ఆత్మాకారం చెందినప్పుడు అసలు విషయచింతన ఆగిపోతుంది. నువ్వు ఆత్మను చింతించాలి అంటే దాని వైభవం నీకు తెలియాలి. దాని వైభవం నీకు తెలియాలి అంటే నువ్వు ఆత్మ గురించి విసుగువచ్చేలాగ శ్రవణం చెయ్యాలి.

ఏ దిక్కుచూసినా నీకు మంచి తలంపులు వచ్చేలాగ, మంచి సంకల్పాలు వచ్చేలాగ, మంచి ఆలోచనలు వచ్చేలాగ చూసుకో. నీ మనస్సు అంతర్ముఖమయ్యి, ఆత్మాన్వేషణ చేయటానికి మంచి తలంపులు నీకు సహకరిస్తాయి. తెలియని విషయాలు వదిలేయండి, తెలుసున్న విషయాలగురించి మాట్లాడుకుందాము. ప్రస్తుతం దేవుడి మాట వదిలేయండి. ఇప్పుడు మీకు నేను అనే తలంపు తెలుస్తోంది కదా. ఈ నేను అనే తలంపు మీకు గాఢ నిద్రలో ఉందా? లేదు. పుణ్యాలు పాపాలు, రాగద్వేషాలు, జన్మలు ఇటువంటి గొడవలు ఏమైనా నీకు నిద్రలో ఉన్నాయా? లేవు. ఈ గొడవలు ఏమీ లేనప్పుడు గాఢనిద్రలో నువ్వు సుఖంగా ఉన్నావా? అక్కడ నువ్వు సుఖంగా ఉన్నావు, శాంతిగా ఉన్నావు. గాఢనిద్రలో కనుక సుఖం లేకపోతే నిద్రను ఎవడూ కోరుకోడు. కాని ప్రతీ మనిషి నిద్రను కోరుకుంటున్నాడు అంటే అక్కడ వాడు సుఖంగా ఉన్నాడు. అంటే గాఢనిద్రలో నేను అనే తలంపు లేనప్పుడు నువ్వు సుఖంగా ఉన్నావు, శాంతిగా ఉన్నావు, జాగ్రదవస్థలో ఈ నేను అనే

నీకు ఎప్పుడూ రాలేదు. రేపటి నుండి ఈ అనుభవాలు రావటం మొదలుపెడతాయి, నువ్వు గుర్రపు స్వారీ చేసేటప్పుడు అనుభవం వచ్చింది అనుకో సడన్‌గా పడిపోతావు. నీకు భగవదనుభవాలు వస్తున్నాయి అని వివరంగా చెప్పకుండా గుర్రపు స్వారీ మానేయి అని చెప్పాడు. ఇక్కడ గోడ ఉంది. గోడ అవతల విశాలమైన మైదానం ఉంది. ఈ గోడ అడ్డు వస్తూ ఉంటే ఇక్కడ కూర్చుని ఆ మైదానాన్ని నువ్వు చూడగలవా ఆధర్ అని రామకృష్ణుడు అడిగాడు. చూడలేము అని చెప్పాడు. అయితే గోడకు ఏదైనా బొర్రు ఉంటే ఆ బొర్రు ద్వారా చూడవచ్చు అని మేజిస్ట్రేట్ చెప్పాడు. నన్నేమి అనుకొంటున్నావు నువ్వు అని రామకృష్ణుడు అడిగాడు. ఆ గోడకు ఉన్న బొర్రే మీరు అని చెప్పాడు. మీ ద్వారా నేను చైతన్యాన్ని చూడవచ్చు. మీరు భగవంతుడు అవునో, కాదో, అది కాదు ఇక్కడ కావలసింది, మీ ద్వారా నేను భగవంతుడిని చూడవచ్చు. రామకృష్ణుడు జ్ఞాపకం వచ్చినప్పడల్లా ఆయన పరాకుగా ఉండేవాడు. ఆ పరాకుతనం వలననే గుర్రం మీద నుండి పడిపోయి చనిపోయాడు. మరి అక్కడ బొర్రు ఉన్నా, ఆ బొర్రు ద్వారా మైదానాన్ని చూడాలనే బుద్ధి నీకు కలగాలి కదా అన్నాడు పరమహంస. నేను పవిత్రుడను అయితే ఆ బొర్రు ద్వారా చూడాలనే బుద్ధి కలుగుతుంది లేకపోతే కలుగదు అని చెప్పాడు. నువ్వు పరమపవిత్రుడవు అయ్యావా అని రామకృష్ణుడు అడిగాడు. అందుకే కదా ఇక్కడకు వస్తున్నాను అని చెప్పాడు.

నీకు ఏ కోరిక పుట్టినా, ఆ కోరిక ఎక్కడ పుడుతుందో చూసుకొని అది పుట్టిన చోటే దానిని అణిచివేస్తే అది వృక్షం అవ్వదు. నీ మనస్సులో ఏ కోరికలు పుడుతున్నాయో చూసుకొని, వాటిని నెరవేర్చటం మానేసి, వాటి బలం పెరగకముందే ఆ కోరికలను తొలగించు కోవటానికి ప్రయత్నం చెయ్యి. మీకు ఏదైనా కోరిక వచ్చినప్పడు దానిని నెరవేరిస్తే ఆ కోరిక పెరిగిపోతుంది. అలా కాకుండా ఆ కోరిక ఎక్కడ పుడుతుందో అక్కడ దానిని అణిచివేస్తే అది అణిగిపోతుంది. మనకి కోరిక వచ్చినప్పడు దానిని సంతృప్తి పరచవచ్చు లేకపోతే దానిని నిగ్రహించవచ్చు. మనకి కోరిక వచ్చినప్పడు దానిని నిగ్రహించాలి అని నువ్వు అనుకొని దానికోసం కొంత ప్రయత్నం చేయాలి. ప్రయత్నం లేకుండా నువ్వు ఒడ్డుకు రాలేవు. కోరికను సంతృప్తి పరిస్తే కొంత ఆనందం వస్తుంది. అది కూడా ఆత్మానందమే కాని ఆ కోరికను సంతృప్తిపరచటం వలన వచ్చింది కాదని నీకు తెలియటంలేదు. మనం బుద్ధి చెప్పినట్లుగా వినం, మనస్సు చెప్పినట్లుగా వింటాము ఇదే మనం పాడైపోవటానికి కారణం. శరీరం కంటే ఇంద్రియములు గొప్పవి, ఇంద్రియములకంటే మనస్సు గొప్పది, మనస్సుకంటే బుద్ధి గొప్పది, బుద్ధికంటే ఆత్మగొప్పది. మనస్సులో ఆలోచనలు వస్తాయి, ఆ ఆలోచనలను మనం విడిచిపెట్టాలా, తీసుకోవాలా అనేది బుద్ధి నిర్ణయిస్తుంది. ఇక్కడ రహస్యం ఏమిటి అంటే బుద్ధి స్వాధీనంలో నీ మనస్సు ఉంటే అది నీకు పాలేరుతనం చేస్తుంది. కాని నీ మనస్సు స్వాధీనంలో బుద్ధి ఉంటే నిన్ను శుభ్రంగా పాడుచేసి, చనిపోయిన తరువాత చీకటి







మనస్సులయం చేసేవాడు శివుడు. శివుడు మనస్సుని లయం చెయ్యకపోతే మనం అరూప స్థితి పొందలేము. నిద్రపోయేముందు నీమనస్సు లయమవ్వటానికి శివస్మరణ చెయ్యమంటారు. నీమనస్సు హృదయంలో లయమవ్వాలంటే నీమనస్సు నిర్మలం అవ్వాలి, ఏకాగ్రం అవ్వాలి, నీమనస్సుకి పవిత్రత రావాలి, ఎంతో కొంత వైరాగ్యం ఉండాలి. నీమనస్సు నిర్మలంగా ఉంచుకోవటంవల్ల నీకు శాంతి వస్తుంది కానీ కోరికలు తీర్చుకోవటం ద్వారా నీకు శాంతిరాదు. వాసనలు ఉన్నంతకాలం మనకు కోరికలు వస్తాయి, నీకు కోరికవస్తోంది. ఆకోరిక ఎవరికి వస్తోంది అని విచారించకుండా దానిని అణచివేయటానికి ప్రయత్నం చెయ్యటం మంచిదికాదు. ఈ కోరిక ఎవరికి వస్తోంది అని ప్రశ్నవేసుకో, కోరిక నీశరీరంలోంచి రావటం లేదు. కోరిక నీకు మనస్సులోంచి వస్తోంది. ఈ శరీరం నాది అని శరీరం చెప్పటంలేదు, నీమనస్సే చెబుతోంది. శరీరం చనిపోయేటప్పుడు ఏడ్చేది కూడా మనస్సే. ఈ శరీరానికే నేను అనే శక్తి ఉంటే వల్లకాటిలోకి ఎవడూ వెళ్ళడు. తీసుకువెళ్ళినా వాడు మళ్ళీ ఇంటికి వచ్చేస్తాడు అన్నారు భగవాన్. ఈ శరీరము చైతన్యానిదికాదు. చైతన్యానికి శరీరం అవసరంలేదు. శరీరం లేకుండా, దేవుడు లేకుండా, ప్రపంచం లేకుండా నీహృదయంలో ఉన్న నిజం స్వతంత్రంగా ఉండగలదు. మనస్సు స్వతంత్రంగా ఉండలేదు. ఈరూపం, నామం నీది అనుకున్నప్పడు ఇంకో రూపంతోటి, నామంతోటి తాదాప్యం పొందుతూ ఉంటుంది మనస్సు. నీహృదయంలో ఒకనిజం ఉంది. దానిస్వరూపం ఉండటం. ఆఉండటం అనేది ఎలా ఉంటుంది అంటే శాంతిగా ఉంటుంది. సుఖంగా ఉంటుంది. శరీరం ఉండటంతోటి, లేకపోవటంతోటి దానికి సంబంధంలేదు. ప్రపంచం కనిపించటం, కనిపించకపోవటంతోటి సంబంధంలేదు. దానితాలుకసుఖం, శాంతి, ఆనందం, దాని తాలుకు ఉండటం నీకు శరీరం ఉండగానే అనుభవంలోకి రావాలి. నీశరీరం స్మశానంలోకి వెళ్ళకముందే నీకు ఆత్మానందం అనుభవంలోకి రాకపోతే నువ్వు మళ్ళీ శవాలను మొయ్యటం తప్పదు. ఆత్మానందం అనుభవంలోనికి వచ్చేవరకూ ఎన్ని శాస్త్రాలు చదివినా ప్రతీజన్మలోనూ మిమ్మల్ని సంసారం వెంటాడుతూనే ఉంటుంది. ఇది సూత్రం.

పుట్టినవాడు ప్రతీవాడూ చచ్చిపోతాడు. చచ్చినవాడు ప్రతీవాడూ పుడతాడు. శరీరం చనిపోయినప్పడు నేను చనిపోతున్నాను అనుకుంటాడు. అంటేవాడు పుడతాడనిలెక్క. అమృతానుభవం పొందినవాడు, ఆఉండటం అనే దానికి చావులేదు కాబట్టి ఈ శరీరం చనిపోయినప్పడు నేను చనిపోతున్నాను అని వాడు అనుకోడు. అందుచేత వాడికి తిరిగి పుట్టుకలేదు. నేను చనిపోతున్నాను అనుకునేవాడు మళ్ళీపుడతాడు. పునర్జన్మ వస్తే మళ్ళీ సంసారం వస్తుంది. మీరు ఈ జన్మలో సుఖంగా ఉన్నాము అనుకోకండి, రాబోయే జన్మలో అనేక దు:ఖాలు రావచ్చు. కర్మ చేస్తే దాని ఫలితం అనుభవించాలి. మీరు ఏదయినా చెడ్డపనులు చేసినా ఇప్పడు మేము సుఖంగానే ఉన్నాం అని అనుకున్నా అది నిన్ను

విడిచిపెట్టదు. ఏదో జన్మలో నిన్ను వెంటాడుతుంది. ఆత్మానుభవం పొందినవాడికి ఇవన్నీ కాలిబూడిద అయిపోతాయి. దానికి సాధన ఉండాలి. కాలం కలసిరావాలి. గురువు యొక్క అనుగ్రహం ఉండాలి. మీరు సాధనలో సక్సెస్ అవ్వాలి అంటే సాధన చేసుకోవాలి అనేటువంటి తపన లోపలినుంచి రావాలి కానీ అది పైనుంచి పోసేది కాదు. మనందరం కాలాన్ని పాడు చేసుకుంటున్నాము. అనవసరమైన కబుర్లు చెప్పకోకూడదు. కాలాన్ని పాడుచేసుకోకూడదు. విత్తం, వృత్తం అని వ్యాసుడు చెబుతాడు. విత్తం అంటే డబ్బులు. వృత్తం అంటే శీలం. నువ్వు డబ్బులు పోగొట్టుకుంటే మళ్ళీ రేపు సంపాదించుకోగలవుగాని, నీ ప్రవర్తనకాని, నీ శీలంగాని నువ్వు పోగొట్టుకుంటే మళ్ళీ నువ్వు సంపాదించటం కష్టం. మళ్ళీ శీలం సంపాదించటానికి అనేక జన్మలు కృషి చేయవలసి ఉంటుంది. విత్తం సంపాదించినంత తేలికగా వృత్తం సంపాదించలేము. అందుచేత విత్తంకంటే వృత్తాన్ని ఎక్కువ జాగ్రత్తగ చూచుకోమని వ్యాసుడు చెప్పాడు. దానికి సహనాన్ని ఎక్కువగా ప్రాక్టీసు చెయ్యాలి.

మనం బాగుపడాలంటే ముందు సత్వగుణాన్ని ప్రాక్టీసు చెయ్యాలి. మనకి వచ్చే తలంపుల విషయంలో బహుజాగ్రత్తగా ఉండాలి. వ్యాసుడు భారతంలో చెప్పాడు - ఏ దిక్కుకి చూచినా, ఏ మూలకి చూచినా పరమపవిత్రమైన ఆలోచనలు, నేను బాగుపడే ఆలోచనలు నా మెదడులోకి వచ్చునట్లు చెయ్యి. నా బుద్ధిలోకి, నా మనస్సులోకి వచ్చే తలంపులు నిర్మలంగా ఉండాలి, పవిత్రంగా ఉండాలి. అటువంటి తలంపులు మాత్రమే నా హృదయంలో ప్రవేశించు నట్లు నన్ను ఆశీర్వదించు ఈశ్వరా అని ప్రార్థించాలి అని చెప్పాడు. మానవజాతి మీద ఎంత ప్రేమగా వాళ్ళు చెబుతున్నారు. మనం ఆ మాట వెనకాల ఉన్న ప్రేమను చూడాలి. నీ మనస్సు నీ హృదయంలో ఉన్న నిజంవైపుకి తిరగాలి. అప్పడు జ్ఞానం ఉదయిస్తుంది. నీ మనస్సు బయట తిరిగితే నీకు అజ్ఞానం మిగులుతుంది, అశాంతి మిగులుతుంది. రమణ మహర్షిగారు చెప్పిన సూత్రం ముందు మనకి అర్థం అవ్వాలి. ఈప్రపంచంలో ఏవస్తువులోను, ఏవిషయం లోను సుఖము అనేది ఎక్కడాలేదని నీకు అవగాహన అవ్వాలి. అది నీకు తెలియనంతకాలం నీమనస్సు బాహ్యముఖం అవుతూనే ఉంటుంది. డబ్బు సంపాదిస్తే ఎక్కువ సుఖం వచ్చేసుంది అని అనుకుంటారు. డబ్బు సంపాదించాక పేచీలు ప్రారంభమవుతాయి. స్వామి వివేకానంద దగ్గరకి ఒకతను వచ్చాడు. నేను పెద్ద చదువులు చదువుకున్నాను అన్నాడు. తరువాత ఏమి చేస్తావు అన్నారు. పెళ్ళి చేసుకుంటాను అన్నాడు తరువాత ఏమి చేస్తావు అన్నారు తరువాత సంసారం వస్తుంది కదా అన్నాడు. తరువాత ఏమి చేస్తావు అన్నారు ఉద్యోగం చేసుకుంటాను అన్నాడు. తరువాత ఏమి చేస్తావు అన్నారు. అప్పడు వాడికి ఆలోచన ప్రారంభమయ్యింది. తరువాత ముసలితనం వచ్చేస్తుంది అన్నాడు. తరువాత ఏమి చేస్తావు అంటే చచ్చిపోతాను అన్నాడు. ఈపనులన్నీ నువ్వు చావటానికి చేస్తున్నావా? నీ జీవిత గమ్యం అదేనా? చనిపోవట మనే పని తప్ప ఈజీవితంలో నువ్వు సాధించవలసింది ఏమీ లేదా? అంటే మనస్సుని





మీద కురుపు ఎటువంటిదో నడమంత్రపుసిరి అటువంటిది అని చెపుతారు. నరం మీద ఉన్న కురుపు ఎంత బాధ పెడుతుందో నడమంత్రపు సిరి అంటే మధ్యలో వచ్చిన సిరి అంత గర్వం తీసుకొనివస్తుంది. డబ్బును సద్వినియోగం చేయకుండా, డబ్బు ఉంది కదా అని దానిని దుర్వినియోగం చేయటం పాపం. కొంతమంది ఎదుటివారి మీద తీర్పులు చెబుతూ ఉంటారు, వాళ్ళమీద వారు తీర్పు చెప్పకోరు. మన ప్రవర్తన ఎలా ఉంది అని వారు చూసుకోరు, ఎదుటివారి ప్రవర్తన ఎలా ఉంది అని చూస్తూ ఉంటారు. అది ఒక మనిషిని చంపటం కంటే ఎక్కువ పాపం అని చెప్పారు. ఇతరులు బుద్ధిమంతులు కాదు అని చెప్పేటప్పడు నువ్వు ఎంత వరకూ బుద్ధిమంతుడవో ఆలోచించుకో. అందుచేత ఇతరులమీద తీర్పులు చెప్పకు, నీ మీద నువ్వు తీర్పు చెప్పకో. బైబిలులో ఏమని ఉందంటే చాలామంది వారి కళ్ళలో ఉన్న దూలాలను చూసుకోవటం మానేసి ఎదుటివారి కంటిలో ఉన్న నలుసును పరిశీలనగా చూస్తారు, ఇది మహాపాపం అని చెప్పారు. నువ్వు బాగుపడాలి అంటే నీ మీద నువ్వు తీర్పులు చెప్పటం నేర్చుకో. భగవంతుడి గురించి మాట్లాడేటప్పడు దాని తాలుక ఎంతోకొంత అనుభవం నీకు ఉండాలి. ఆత్మవిద్య గురించి కొంచెం కూడా అనుభవం లేకుండా ఇతరులకు ఆత్మగురించి బోధించటం కూడా దోషమే. నీలోపల లేనిది ఉన్నట్లుగా బయట నటించటం కూడా పాపమే.

నువ్వు ఏదైనా పనిచేసినప్పడు ఆ పనికి నువ్వు బాధ్యత వహించాలి. బాధ్యత లేకుండా పనిచేయటం కూడా పాపమే. ఎవడో ఎవడినో చంపేస్తే పాపం అంటున్నావు. నీకు కొంచెం కూడా ఆత్మానుభవం లేకుండా, జీవితంలో కొన్ని క్షణాలు అయినా ఆత్మశాంతిని అనుభవించ కుండా ఆత్మగురించి నీకు టీచింగ్ ఏమిటి? జీవితం పొడుగునా కాకపోయినా కనీసం కొన్ని క్షణాలు అయినా ఆత్మానందం అనుభవించాలి కదా, పలుకులు బంగారంలాగ ఉండాలి కాని పలుకులు ములుకుల్లా ఉండకూడదు, ములుకులు అంటే ముళ్ళలాగ ఉండ కూడదు. కొంతమంది ఏది మాట్లాడినా ఎదుటివారిని నొప్పించేలాగ మాట్లాడతారు. పలుకులు ములుకుల్లా ఉంటే, ఒక మనిషి ఇంకో మనిషిని చంపేస్తే ఎంత పాపమో ఇదీ అంతే పాపం. పుస్తకాలు చదివి నేర్చుకునే పాఠాలుకంటే జీవితం మనకు నేర్పే పాఠాలు ఎక్కువ ఉంటాయి. రామకృష్ణ పరమహంస గారి దగ్గరకు ఒక మెజిస్ట్రేట్ వచ్చేవాడు. ఆయన గుర్రం మీద దక్షిణేశ్వరం వచ్చేవాడు. ఆయన పేరు ఆధర్. నీకు చాలా కాలం నుంచి గుర్రపుస్వారీ అలవాటు అయిపోయింది, ఇంతవరకు గుర్రపు స్వారీ చేయటం బాగానే ఉంది, ఇంక భవిష్యత్‌లో గుర్రపు స్వారీ మానేయి అని రామకృష్ణుడు చెప్పాడు. ఆయనకు రామకృష్ణుడు మీద గౌరవం ఉంది కాని ఈ మాటలు ఆయన పట్టించుకోలేదు. తరువాత రెండు నెలలకు ఆయన గుర్రం మీద నుండి పడిపోయి చనిపోయాడు. రామకృష్ణుడు ఎందుకు చెప్పాడు అంటే ఇది వరకు నువ్వు నా దగ్గరకు రాకముందు వూరికే భగవంతుడి గురించి చదివావు కాని వాడి తాలుక అనుభవాలు

పచ్చి ఉందో లేదో అని ప్రాక్టికల్‌గా చేసి చూసుకునేవాడు. రామకృష్ణుడు శరీరం విడిచిపెట్టిన తరువాత, ఆయన శరీరాన్ని స్మశానంలోకి తీసుకువెళ్లి దహనం చేసి వచ్చాక రామకృష్ణుడి దగ్గర ఉన్న భక్తులు కొంతమంది ఏడుస్తారు. రామకృష్ణుడు చనిపోయినప్పుడు ఏడవలేదు, ఆయనని దహనం చేసినప్పుడు ఏడవలేదు, వాళ్ళు ఇంటికి వచ్చేటప్పటికి శూన్యంగా కనిపిస్తుంది అప్పుడు ఏడుస్తారు. ఆయన జీవితం పొడుగునా ఇంత తత్వం చెబితే మీ ఏడుపు ఏమిటి? అని సంసారభక్తులు అడుగుతారు. ఆ రూపం కనబడదని, ఆ మాటలు వినపడవని మేము ఏడవటం లేదు ఆ మాటల వెనకాల ఉన్న ఆ ప్రేమ ఇంక మాకు కనబడదు కదా, అది భూమికి సంబంధించిన ప్రేమకాదు, వైకుంఠానికి, స్వర్గానికి సంబంధించిన ప్రేమ కాదు. ఆ ప్రేమ మళ్ళీ మనకి అనుభవించటానికి దొరకదు కదా అని ఏడుస్తున్నాము అని సన్యాసభక్తులు చెబుతారు.

మనం శివుడు వేరు, నారాయణుడు వేరు అనుకుంటున్నాము. మనకి రూపబుద్ధి ఉండటం వలన వాళ్ళు వేరు అనుకుంటున్నాము మనకి రూపబుద్ధి ఉన్నంతసేపు మోక్షం రాదు. బేధబుద్ధి దాటినవాడికి విష్ణువుకి, శివుడికి తేడా కనిపించదు. వేషహీనత: స్వాత్మదర్శనం అంటే నీ రూపం కూడా ఒక వేషం. రూపాన్ని బట్టి నామం వస్తుంది. రూపబుద్ధి పోయిన క్షణంలో, నామబుద్ధి పోయిన క్షణంలో నీ స్వరూపం నీకు వ్యక్తమవుతుంది. అందుచేత మనకి రూపం ఉండగానే ఇది వేషం అని మనకి అనుభవంలోకి రావాలి. ఈ రూపబుద్ధి పోతేగాని మనకి అరూపం వ్యక్తంకాదు. అరూపం వ్యక్తమైతేనేగాని మనకి మోక్షం రాదు. ఇది ఫైనల్ వర్డ్. అల్టిమేట్ వర్డ్.

## (సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు, 08-03-2012, చించినాడ)

ప్రియమైన ఆత్మబంధువుల్లారా!

ఈమధ్య ఒక శిష్యుడు గురువుగారిని అడుగుతున్నాడు "ఏమండీ గురువుగారు ఒక మనిషి ఇంకోమనిషిని చంపుతూ ఉంటే నేను కళ్ళారా చూసాను మరి అది పాపం కాదా" అని అడిగాడు. గురువుగారు ఏమని చెప్పారు అంటే "ఒక మనిషి ఇంకో మనిషిని చంపటం పాపమే, అది ఒక్కటే పాపం అనుకోకు. దానితో సమానమైన పాపాలు చాలా ఉన్నాయి" అని చెప్పారు. ఉదాహరణకు కొన్ని చెప్పండి అని శిష్యుడు అడిగాడు. మనకి నీరు ఎంత అవసరమో అంతే వాడుకోవాలి కాని అవసరమైన నీటికంటే ఎక్కువ వాడటం కూడా దోషమే. అన్నం తినేటప్పుడు మీకు ఎంతవరకు అవసరమో అంతవరకే వడ్డించుకొని తినాలి కాని ఎక్కువ పెట్టించుకొని పాడుచేయటం కూడా దోషమే. మన దగ్గర ఉన్న డబ్బును సద్వినియోగం చేయటం మానేసి దుర్వినియోగం చేయటం కూడా దోషమే. ధనం వలన చాలామంది పాడైపోతారు. ధనాన్ని బట్టి చెడుఅలవాట్లకి వెళతారు. నరం







అంతర్ముఖం చేయటానికి స్వామిజీ వాడిని తరుముకు వెళ్ళాడు. చనిపోవటమేనా నీగమ్యం, అంతకంటె నువ్వు చేసేపని లేదా అంటే నీశరీరానికి చావురాకముందే చావులేనిస్థితిని పొందు అదే నిజమైనపని మిగతావన్నీ మిథ్యాపనులే అని స్వామిజీ చెప్పాడు.

ఆచార్యులవారు, రమణమహర్షిగారు ఈ ప్రపంచాన్ని మాయ అంటారు. రామకృష్ణుడు మాయ అనడు లీల అంటాడు. మన శరీరాలు బొమ్మలు మాత్రమే. అసలు ఈసృష్టి ప్రయోజనం ఏమిటి? ఈప్రపంచంలోకి నువ్వు వచ్చిన పని ఏమిటి? నీలో ఉన్న బలహీనతల్ని పోగొట్టుకుని నీహృదయంలోకి నువ్వు వెళ్ళటానికే ఈప్రపంచంలోకి వచ్చిన ప్రయోజనం. అది తప్పించి నువ్వు మిగతావి ఏవి సాధించినా ఒకటి లేని సున్నలు అన్నారు భగవాన్. నీ మనస్సు హృదయాకారం చెందటం, నీమనస్సు పవిత్రం అవ్వటం అంత తేలికైన పనికాదు. నీలో ఉన్న బలహీనతలు పోవాలి. బలహీనతలు అంటే మీ మనస్సు బయటకు వెళుతూ ఉంటే ఏకారణం వల్ల మనస్సు బాహ్యముఖానికి వెళుతోందో చూచుకొని ఆ కారణాన్ని కట్ చేయాలి. ఈ భూమిమీదకు నువ్వు వచ్చిన పని అదే. జపమూ దానికే, ధ్యానమూ దానికే, పూజదానికే. కోరిక లేకుండా, ఆశలేకుండా నిరహంకారంగా పనిచేయటం కూడా బలహీనతలను పోగొట్టుకుని నీహృదయంలోకి నువ్వు వెళ్ళటానికే. దేవుడు నీహృదయంలో నిజం రూపంలో ఉన్నాడు. ఈనిజం నీకూడా ఉంది. నీ నిద్దట్లో కూడా ఉంది. గుడిలో ఉన్న దేవుడు గొడవ నీకు నిద్దట్లో ఏమీలేదు. కానీ నిద్దట్లో నీహృదయంలో ఉన్న నిజం నీకు తెలియకపోయినా ఉందని స్ఫురిస్తోంది. ఆనిజం ఇప్పుడూ ఉంది. కానీ ఉందని మనకు తెలియటంలేదు. ఎందుచేతనంటే మనస్సు కల్పించిన విషయాలు నిద్దట్లోలేవు. ఇప్పుడు ఉన్నాయి కాబట్టి జాగ్రదవస్థలో మనకి నిజం తెలియటంలేదు. మనస్సు కల్పించిన విషయాలు నిద్దట్లో వాటంతట అవి బయటకు ఎలా పోతున్నాయో అలాగ ఇప్పుడు నువ్వు సాధనచేసి పోగొట్టుకోగలిగితే జాగ్రదవస్థలో ఆనిజం నీకు అనుభవంలోకి వస్తుంది. ఇప్పుడు నువ్వు నేను, నేను అంటున్నావు కదా. నీశరీరం చావకముందే నువ్వు చెప్పే నేను చచ్చిపోతే నీకు ఆత్మ ఎరుకలోకి వస్తుంది. అప్పటివరకూ ఏచిట్కాలవల్ల, జిమ్మిక్కులవల్ల అది తెలియబడదు. ఆత్మజ్ఞానం ఎవరికి వస్తుంది. నువ్వు బతికి ఉండగా చచ్చిపోవాలి, జీవించి ఉండగా మరల పుట్టాలి. అప్పుడు నీకు జ్ఞానోదయం కలుగుతుంది. మృత్యువు రాకముందే మృత్యుంజయుడిని తెలుసుకోమని భగవాన్ చెప్పారు. మృత్యువుని జయించినవాడు శివుడు. మృత్యువుని జయించినవాడికి మృత్యుంజయుడు తెలుస్తాడు. నేను చనిపోతున్నాను అనుకునేవాడు మృత్యుంజయుడు అవ్వడు. మృత్యువులేని వస్తువు ఒకటి నీహృదయంలో ఉంది. ఇప్పుడు నేను అనేటప్పటికి నీకు శరీరం స్ఫురిస్తోంది అలాగే నీకు నేను అనేటప్పటికి నీప్రయత్నంతోటి సంబంధం లేకుండా నీహృదయంలో ఉన్న సద్వస్తువు నీకు స్ఫురించాలి. అది నీ శరీరం చనిపోకముందే సాధించాలి. ఆవస్తువు నీకు తెలిసిన వెంటనే నువ్వు కాని దానిలో నుండి

విడిపోతావు. ఆసద్వస్తువు నీకు అనుభవంలోనికి రావటమే మృత్యుంజయుడిని తెలుసుకోవటం. అంతవరకూ వాడు నీకళ్ళకి కనబడడు, నీచెవులకి వినబడడు, నీబుద్ధికి అందడు. గ్రంథాలు అధ్యయనం చేయటం వల్లకాని, నీకు ఉన్న గౌరవాలవల్లకాని, ఈసమాజంవల్లకాని దేనివల్లా నీకు తెలియబడడు. ఆయన అంతటివాడవు అయితే నీకు ఆయన తెలియబడతాడు కాని లేకపోతే నీకు తెలియబడడు. అందుచేత నువ్వు ఆయనకు శరణాగతి చెయ్యటం నేర్చుకో.

మీ అవసరాలు ఏమిటో భగవంతుడికి తెలియదా? మీరు కోరుకుంటేనే తెలుస్తాయా. మీహృదయంలో ఏముందో భగవంతుడికి తెలియదా?నాకు ఇది కావాలి, అది కావాలి అని గుడిలోకి వెళ్ళి అడగకండి. మీరు అలా అడిగితే మీరు శరణాగతి పొందలేదని అర్థం. ఈశ్వరుడు సర్వశక్తిమంతుడు, సర్వాంతర్యామి. ఆయనకు తెలియకుండా ఈప్రపంచంలో ఏమీ జరగటానికి వీలులేదు. నువ్వు ఈశ్వరుడికి శరణాగతి చేయటం అలవాటు చేసుకో. నేనుని పోగొట్టుకోవాలని నేను ఎప్పడూ ప్రయత్నం చేయలేదు అన్నాడు తుకారామ్ పాండురంగడికి చేసిన శరణాగతిలో ఆయన దేహగతమైన నేను పోయింది. తుకారామ్‌కి అంతారంగడే. అశాంతి వస్తే రంగడు, శాంతి వస్తే రంగడు, మంచిలోను, చెడ్డలోను, కష్టంలోను, సుఖంలోను, రంగడిని తప్పించి ఎవడినీ చూడలేదు. ఆభక్తిమార్గంలో దేహగతమైననేను పోయింది. కలియుగంలో చాలా తేలికైన మార్గం, సులభమైనమార్గం, అందరికీ అందే మార్గం భక్తిమార్గం.

శరణాగతికి మించిన ప్రార్థనలేదు, శరణాగతికి మించిన సాధనలేదు. శరణాగతి కావాలి అంటే వాడు విశ్వాసపాత్రుడై ఉండాలి. శరణాగతికి, భక్తికి తేడా ఏమిటి అంటే, భక్తిమార్గంలో అది కావాలి, ఇది కావాలి అని దేవుడిని అడుగుతారు. శరణాగతిమార్గంలో నీఇష్టమే నాఇష్టం, నీసంకల్పమే నాసంకల్పం. నాకు ఏది అవసరమో నీకు తెలుసుకదా. నువ్వు సర్వజ్ఞుడవు. సర్వాంతర్యామివి. మనకంటె మన అవసరాలు భగవంతుడికి తెలుసు అని శరణాగతి చెందినవాడు అలా ఉంటాడు. గతి అల్లా శరణాగతి అని దానికి మించిన గతి ఏమీలేదు అని రామానుజుడు చెబుతాడు. శరణాగతి వల్లకూడా మృత్యుంజయత్వం పొందవచ్చు అన్నారు భగవాన్. విశ్వాసం ఉన్న వాడికి శరణాగతి మంచిది. విశ్వాసం లేనివాళ్ళకి నేను ఎవడను అనే విచారణ మంచిది అన్నారు. దేవుడు ఉంటే మాకు ఎందుకు కనపడడు అని ఒకరు భగవాన్‌ని అడిగారు. భగవంతుడు నీ హృదయంలోనే ఉన్నాడు. నీహృదయంలో ఉన్న దేవుడు నీకు కనపడకుండా ఈనేను అనే తలంపు నీకు తెరకింద అడ్డు వస్తోంది. నీకు బయటవాళ్ళు ఎవరూ అడ్డురావటంలేదు. ఈనేను అనే తెరతీయాలి. నీమనస్సుని చింపకపోతే ఈశ్వరుడు అంతర్యామిగా ఉన్నా నీకు అనుభవంలోనికి రాడు. మనస్సుని చింపాలి. ఆమనస్సే నువ్వు అనుకున్నప్పుడు దానిని నువ్వు ఎలా పోగొట్టుకుంటావు.







మనస్సుకి హద్దులు ఉన్నాయి, పరిమితులు ఉన్నాయి. నీలోపల ఉన్న చైతన్యానికి హద్దులులేవు, పరిమితులు లేవు. దేనికయితే పరిమితులు ఉన్నాయో అది పోయేవరకూ నీకు పరిమితిలేని వస్తువు ఉన్నా అది నీకు అనుభవంలోనికి రాదు. మోక్షసుఖం నీకు తెలియదు. ఆమనస్సు అనే తెర తెగిపోయిన వెంటనే వరదలు వచ్చినప్పడు నదులు ఎలా ప్రవహిస్తాయో అలాగ నీహృదయంలో ఉన్న ఆనందం నీ సహస్రారంలోకి ప్రవహిస్తుంది. అప్పడు దేవుడు ఉన్నాడో లేదో ఎవరూ చెప్పనక్కరలేదు నీకే అనుభవంలోకి వస్తుంది అన్నారు.

నరకాసురుడిని కృష్ణుడు చంపాడు అని చెబుతారు. దేహం నేను అనుకునేవాడే నరకాసురుడు. నరకాసురుడిని ఎవడు చంపాడు, భగవంతుడు చంపాడు. నువ్వు ఎంత బలవంతుడవు అయినా, నువ్వు ఎంత సాధన చేసినా దైవసహాయం లేకుండా నువ్వు నేనుని తొలగించలేవు. ఏసుక్రీస్తుని శిలువవేశారు. అలాగే మనలో ఉన్న నేను కూడా శిలువవేయబడాలి. ఏసుని శిలువవేయబడుతున్న టైములో యెహోవా నాచేతులు వదిలేశావా, నన్ను మరచిపోయావా అని దీనంగా ప్రార్థిస్తున్నాడు. ప్రాణంపోయే టైము వచ్చేసింది ఏసుకి. ప్రాణంపోయే లోపులో ఒకమాట అన్నాడు ఏసు. నన్ను వదిలేశావా అని పొరపాటుగా మాట్లాడాను. ఓతండ్రీ నన్ను వదిలేశావా అనటానికి నువ్వు వేరుగా, నేను వేరుగా ఉన్నానా? నిన్ను నేను తెలుసుకున్నాకా నువ్వే నేను అని నాకు అర్థమవుతోంది. ఐ అండ్ మైఫాదర్ ఆర్ ఒన్ అన్నాడు. ఏసు అప్పడు మత్యంజయత్వం పొందాడు. దేహాభిమానం శిలువ వేయబడ్డాకా ఫాదర్, సన్ ఒకటే అని ఏసుకి తెలిసింది. యెహోవా అంటే ఒక వ్యక్తికాదు. యెహోవా అంటే నేను ఉన్నాను. ఆ ఉన్నదేదో అది నేనై ఉన్నాను. ఉన్నదేదో ఉంది అది నేనే అయి ఉన్నాను అనే అనుభవం నీకు వచ్చేవరకూ నిన్ను దేహాభిమానం విడిచిపెట్టదు. నువ్వుకాని దానిని నేను అనుకుంటే నువ్వు పాపివి. నువ్వు ఏదయితే అవునో అది నీకు నేనుగా అనుభవం వచ్చినప్పడు నువ్వు పుణ్యాత్ముడవు. దేహాత్మబుద్ధి ఉన్నంతకాలం నువ్వు పాపివే అన్నారు భగవాన్.

ఉన్న సద్వస్తువు గురించి భగవాన్ ఎక్కువగా చెప్పారు. ఆఉన్నదానిని చేరుకోవటం ఎలాగో రామకృష్ణుడు ఎక్కువగా చెప్పారు. అందుచేత రామకృష్ణుడిని సాధనావతారం అంటారు. ప్రతిదీ ఆయన ప్రాక్టికల్‌గా చేసి చూపించాడు. మట్టి, రాయి, బంగారం మూడు చేతితోటి పట్టుకొని ముందు మట్టిని గంగానదిలో వదిలేవాడు. తరువాత రాయి వదిలేవాడు. తరువాత చేతిలో ఉన్న బంగారం గంగానదిలో వదిలేసాడు. అంటే నా మైండు మట్టి వదిలేసినప్పడు ఎలా ఉందో, బంగారం వదిలేసినప్పడు కూడా అలాగే ఉందా? లేక మనస్సు చివుక్కుమంటుందా అని చూచుకునేవాడు కాని మట్టి వదిలేసినప్పడు ఎలా ఉందో బంగారం వదిలేసినప్పడు ఆయన మనస్సు అలాగే ఉంది. ఆయన శరీరం ఇంకా కాలలేదు కాని మనస్సు కాలిపోయి ఉంది. ఆయనకు ఇతరుల గొడవ అనవసరం. ఆయన మైండులో

## సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు

| | | |
|---|---|---|
| జూన్ | 13 | గుండుగొలను |
| జూన్ | 21 | జిన్నూరు |
| జూలై | 3 | గురుపౌర్ణమి, సత్యసాయి నిగమ్, హైదరాబాద్ |

With malice to none, Charity even unasked, and help to all creatures in thought, word and deeds, is the pious nature of good men, always.

**- Mahabharatha**

## నిజమైన జీవితం

నేటి మానవాళి దుఃఖము, అశాంతికి లోనై ద్వంద్వాల మధ్య ఊగిసలాడుచూ, వెలితితో ప్రశాంతత లేని జీవితాలు సాగిస్తూ, గమ్యం తోచక కొట్టుమిట్టాడుతున్న తరుణంలో 'ఆధ్యాత్మికత' గుర్తుకువస్తుంది. నిజమైన మానవులుగా జీవించాలన్నా, సమాజానికి ఉపయోగపడాలన్నా, ముందుగా మనము ప్రశాంతంగా జీవించే జీవన కళను నేర్చుకోవాలి. మన దుఃఖానికి, అశాంతికి కారణం ఇతరులు అని గ్రహించడానికి జ్ఞానం అవసరం లేదు. కాని మన దుఃఖానికి, అశాంతికి కారణం మనమే! అని గ్రహించడానికి జ్ఞానం కావాలి. ఈ విషయం అర్థమైతే శాంతిగా జీవించగలం. శాంతి, సహనం అనేవి గొప్ప సంపద. దేహేంద్రియ మనోబుద్ధుల కతీతమైన నిత్య నిరతిశయ ఆనందమే మన స్వరూపం. అట్టి సచ్చిదానందం స్వరూపంగా, తానుగా వ్యక్తం అవ్వకుండా అడ్డు వచ్చేది, దుఃఖాన్ని, అశాంతిని తీసుకొచ్చేది దేహాత్మబుద్ధియే! వ్యక్తిభావనయే! వ్యక్తిభావన నశించిన తరువాతే నిజమైన జీవితం ప్రారంభమవుతుంది. వ్యక్తిభావన నశించాలంటే నిరంతర అభ్యాస, వైరాగ్యములు కావాలి. కాని అభివృద్ధి, ఎదుగుదల పేరిట మరింత అశాంతికి గురవుతున్నాం. ప్రతిక్షణం దేనికోసమో ఆరాటపడుచూ, స్వరూపశాంతికి దూరం అవుతున్నాం. భవిష్యత్తు భద్రంగా ఉండాలన్న తాపత్రయంతో వర్తమానంలోని ఆనందాన్ని కోల్పోతున్నాం. మనలో ఉన్న రెండే విషయాలను ప్రయత్నం చేసి తొలగించుకోవాలి, అవి వ్యసనం, అజ్ఞానం. ఈ రెండింటిని తొలగించుకుంటే అతడు మహాత్ముడే.

**- చావలి సూర్యనారాయణమూర్తి, టీచర్, అమలాపురం**

## మనస్సు అనేది గతజ్ఞాపకాల ధూళి - దాన్ని నామజపంతో గడపటమే సాధన

ఆధ్యాత్మిక ప్రగతికి మనస్సే పెద్ద ఆటంకము. మనస్సు అనేది అద్దంపై పేరుకొనిపోయిన ధూళి. అది ఎంత మందంగా ఉంటే మన ప్రతిబింబం కనబడదు. మనం ఎన్నో వేల జన్మల నుంచి కూడబెట్టుకొని వెళుతున్నాము. మన గతం అంతా 'గుర్తులు' లేదా వాసనలు అవి మెదడులో నిక్షిప్తమైనవి. అవి విత్తనాలు అంటారు. మనం ఒంటరితనంలో ఉన్నామని అనుభూతి పొందితే మనకు సమస్యలు కావలసివస్తే మనం వాటిని కొనితెచ్చుకోవచ్చు, లేదా దుఃఖాలు అయినాసరే. అవి మనకు అవసరం లేదు, అవి మన ఎంపిక, మన ఇష్టం. సాధకుడు ఈ మర్మాన్ని గుర్తుంచుకొంటే విశ్రాంతే. ఆ జ్ఞాపకాలు గడ్డకట్టి కుప్పగా ఉన్నాయి. అవే అహంభావనను సృష్టిస్తాయి. అవి ఉన్నాయనే విషయాన్ని 'నేను' అనే ఆలోచన ద్వారా వ్యక్తమౌతుంది. మనం వాటికి సాక్షిగా ఉంటే ఓ ఆలోచనారహితమైన అమనస్కమైన స్థితిలో ఉంటాము. మనం ఎప్పుడైతే మనస్సుకి లోతుగా, గాఢంగా చూస్తామో అప్పుడు అవి మాయమైపోతాయి. అంటే అవి దుమ్ముయని నమ్మి విసర్జిస్తే వాటిపై ఆసక్తి నశిస్తుంది. ఆలోచనలు మబ్బు లాంటివి. మనమే వినీలాకాశం. ఆకాశాన్ని మబ్బులు ఏమీ చెయ్యలేవు. జార్జిగుర్జీఫ్ "నిరంతరంగా మీరు ఎక్కడ ఉన్నా సరే మిమ్ములను మీరు గుర్తుంచుకోండి" అంటారు. అంటే ఆత్మ ఎరుకలో జీవించు అని అర్థం కాని మనం అలవాట్ల ద్వారా బ్రతుకుతున్నాము. అలాగే ఉంటే అది ఎప్పటికీ అలాగే ఉంటుంది. దాని సొంత శక్తి దానికి ఉంది. అది మన ఏమరపాటువల్ల మనలో నుంచే శక్తిని తీసుకొని దాని ఆట అది ఆడుతోంది. మనం గతంలో దానికి సహకరించాము. ప్రస్తుతం కూడా అలాగే సహకరిస్తున్నాము. అది మనకు యజమాని అయి మనలను ఆజ్ఞాపిస్తున్నది, శాసిస్తున్నది. మనం విధేయులై దానికి సేవకునిగా మారాము. ఆ అలవాట్లను మనం అనుసరించి తీరాలని నిర్భందిస్తుంది. మనం బాధితులమై అశాంతిలో గడుపుతాము. దీనినే "కర్మ సిద్ధాంతం అంటారు" పెద్దలు. అసలు నేరస్తుడైన 'నేను' చనిపోతే కర్మ సిద్ధాంతం ఎవరికి వర్తిస్తుంది. అందుచేత గతానికి స్వస్తి చెప్పాలి. భగవాన్‌ని కర్మలు ఎలా పోతాయి? అంటే "మర్చిపోతే పోతాయి" అన్నారు. అలా చెయ్యకపోతే దెయ్యం జీవితం గడపవలసిందే. ప్రాణంలేనిది మన చుట్టూ తిరుగుతూ వెంటాడి వేధిస్తున్నది. సంతోషాలతో, విచారాలతో, విషాదాలతో, కోపంగా, అసూయతగ మనం తయ్యారయ్యేలా చేస్తున్నది. ఏ విషాదం జరిగినా మొదట కోపం వస్తుంది. దాన్ని శరీరం అనుసరిస్తుంది. తరువాత శరీరానికి రోగం వస్తుంది. గడిచిపోయిన దాని గురించి ఏడ్చి మొరపెట్టుకోవద్దు అది తెలివి తక్కువతనం. జాగృతిలోకి రావాలి. మనస్సు మధ్యలో వచ్చి దాని పాట ఆటను మొదలుపెడుతుంది. పశ్చాత్తాపం వద్దు, తప్పు చేసామని అనుకోవద్దు. శ్రీనాన్నగారు "పూర్వజన్మలో వాటిని అనుసరిస్తే ఈ జన్మలో అవి మనలను అనుసరిస్తాయి" అన్నారు. ఏదో ఒక ఆలోచన మనలను హఠాత్తుగా సుదీర్ఘంగా తీసుకొని పోతుంది. దాన్ని మనం గుర్తించాలి. కొంచెం తెలివిని ఉపయోగించి గురునామ జపంతో దాన్ని తమురుతూ ఉంటే దాని బలం తగ్గిపోయింది అని గ్రహిస్తాము. అదే సాధన. పరమహంసగారు "నీటి మీద పడవ ఉండవచ్చు, పడవలో నీళ్ళు ఉండకూడదు. సంసారంలో మనం ఉండవచ్చును, మనలో సంసారం ఉండకూడదు" అన్నారు. వ్యవహార పరిష్కారానికి మనస్సును వాడుకో దానితోనే ఉండకూడదు అంతే.

**- సాగిరాజు రామకృష్ణంరాజు, అర్థవరం**

**Vol : 17 Issue : 09**
**05-05-2012**